జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 31 మే 2025

www.prajajyothinews.com



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక



హాలియా,మే30( ప్రజా జ్యోతి ) : రాష్ట్రస్థాయిలో జరిగే అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలకు హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికయ్యాడు. మే 26 న జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ మేకల అభినవ్ స్టేడియం లో నిర్వహించిన అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ ఆర్ పవన్ కుమార్ 300 మీటర్ల ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపార ు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి జూన్. ఒకటి నుంచి జింఖానా గ్రౌండ్, హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు,పీఈటి ఆవుల చంద్రశేఖర్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## యాసంగిలోనూ రికార్డ్ స్థాయిలో..

# ధాన్యం కొనుగోళ్లు

- వానా కాలం పంటలకు ముందస్తు ప్రణాళికలు
- అర్హులైన లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డులు
- 10,665 కోట్ల వ్యయంతో 2.81 కోట్ల మందికి ఉచితంగా సన్న బియ్యం
- నీటి సామర్థ్యం పెంపుకై ప్రాజెక్టులలో పూడిక తీత పనులు
- అవినీతికి పాల్పడితే చర్యలు కఠినం
- ప్రాధాన్యత క్రమంలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలు
- భూసేకరణ వేగవంతానికి అధికారులకు ఆదేశాలు
- ప్రజా సమస్యలపై సత్వర చర్యలు
- బి.ఆర్.ఎస్ పాలనలో నీటిపారుదల రంగం విధ్వంసం
- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 30(ప్రజాజ్యోతి):కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వానాకాలం సీజన్ లో రికార్డ్ సృష్టించిన ధాన్యం దిగుబడి యాసంగి సీజన్ లోనూ అదే రికార్డు పునరావృతం అయ్యిందని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా రైతాంగం పట్ల అనుసరించిన విధానాలే రికార్డు స్థాయిలో పంట దిగుబడికి తార్కాణమనా న్నరు. శనివారం రోజున సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లతో కలసి ధాన్యం కొనుగోళ్లు, వానాకాలం సీజన్ వ్యవసాయ ప్రణాళికలు, ఇందిరమ్మ ఇళ్ళు,భూ భారతి, నీటిపారుదల రంగంపై జరిగిన సమీక్షా

## చిన్నారులకు ఉపయుక్తంగా

# శిక్షణ శిబిరం

- క్రీడాకారులకు సర్టిఫికెట్, డ్రెస్ కిట్, అల్పాహారం పంపిణీ
- రానున్న దసరాకు భారీ ప్రైజ్ మనీతో వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు
- వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ,మే 30,( ప్రజాజ్యోతి ): వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, క్రీడాకారులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారంబిఎల్ఆర్ బ్రదర్స్, నూకల వేణుగోపాల్ రెడ్డి( ఎన్.వి.ఆర్) యూత్ సంయుక్తంగా ఒక నెల రోజులపాటు నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాజరై క్రీడాకారులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ సర్టిఫికెట్, డ్రెస్ కిట్, అల్పాహారం అందించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడి 12మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

మిర్యాలగూడ. మే 30,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామశివారులో పేకాటస్థావరం పై రూరల్ పోలీసులు శుక్రవారం మెరుపు దాడి చేసి 12మంది పేకాట రాయుళ్లని అదుపులో కి తీసుకున్నారు. గ్రామ శివారలో ఉన్న ఖాళీ స్థలములో కొంత మంది పేకాట అడుతున్నారనే సమాచారము మేరకు దాడి చేయగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన 12 మ ంది పేకాట ఆడుతూ పట్టుబడినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. శిబిరం లో రూ.54,000 నగదు, 12 సెల్ ఫోన్లు , 9 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గెల్లి రవి

-నియామక పత్రాన్ని అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



# చిన్నారులకు ఉపయుక్తంగా శిక్షణ శిబిరం

## క్రీడాకారులకు సర్టిఫికెట్, డ్రెస్ కిట్, అల్పాహారం పంపిణీ
## రానున్న దసరాకు భారీ ప్రైజ్‌మనీతో వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు
## వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ,మే 30,( ప్రజాజ్యోతి ):** వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, క్రీడాకారులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారంబిఎల్ఆర్ బ్రదర్స్, నూకల వేణుగోపాల్ రెడ్డి( ఎన్. వి. ఆర్) యూత్ సంయుక్తంగా ఒక నెల రోజులపాటు నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాజరై క్రీడాకారులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ సర్టిఫికెట్, డ్రెస్ కిట్, అల్పాహారం అందించారు. సబ్ జూనియర్ క్రీడాకారులు (చిన్నారుల)తో సరదాగా కాసేపు వాలీబాల్ ఆడి అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు వృధా కాకుండా వివిధ క్రీడలలో శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చిన ఎన్ వి ఆర్ యూత్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నేటితరం పిల్లలు మొబైల్ ఫోన్లు,ఇంటర్నెట్ కు అలవాటు పడి శారీరిక ఆరోగ్యం మీద దృష్టి పెట్టడంలేదన్నారు. ఇలాంటి సమ్మర్ క్యాంపులను ఉపయోగించుకొని భవిష్యత్ తరాల వారు శారీరక ఫిట్నెస్ సాధించి ఆరోగ్యాన్నికాపాడుకోవాలన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు తాను ఎప్పుడు ముందుంటానని గతంలో అనేక టోర్నమెంటులు బిఎల్ఆర్ బ్రదర్స్ తరఫున నిర్వహించామని అన్నారు. ఈసారి దసరాకు వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పెద్ద ఎత్తున టోర్నమెంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భారీ ప్రైజ్ మనీ తోపాటు అన్ని సౌకర్యాలతో టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో శిక్షణ ఇచ్చిన కోచ్ లను ఎమ్మెల్యే సన్మానించారు. జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ తో ముచ్చటించారు. తాను కొన్ని ఏళ్లుగా ఇదే కాలేజీ మైదానంలో వాకింగ్ చేస్తున్నానని, వాకర్స్ కోసం ట్రాక్ ను ఎంతగానో అభివృద్ధి చేశామని, మైదానాన్ని కూడా అన్ని హంగులతో అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడోత్ అశోక్ నాయక్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, రుణాల్ రెడ్డి, వెంకన్న, కొమ్ము శ్రీనివాస్, 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు నాగు నాయక్, కోచ్ లు బూడిద సైదులు, మహేందర్ రెడ్డి, ఎంఈఓ బాలాజీ నాయక్, వాకర్స్ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, శరత్, నాగరాజు, అశోక చారి, మనోహర్, లక్ష్మణ్,కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. వి. ఆర్ ఫౌండేషన్ చైర్మన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ మైదానాన్ని బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి లో జరిగినటువంటి క్రీడలలో రాణించి, మైదానం అభివృద్ధి చేసిన మాలాంటి వారికి పేరు తీసుకుని వచ్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. వి. ఆర్ ఫౌండేషన్ ముఖ్యులు ఆడోత్ అశోక్ నాయక్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి,రుణాల్ రెడ్డి, వెంకన్న ,కొమ్ము శ్రీనివాస్,25వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి నాగునాయక్,బూడిద సైదులు,మహేందర్ రెడ్డి, మండల విద్యాధికారి మాలోతు బాలాజీ నాయక్, వాకర్స్ అధ్యక్షులు లక్ష్మణ్,శరత్ కోచ్ లు నాగరాజు ,అశోక్ చారి, మనోహర్ ,లక్ష్మణ్, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సిఐటియు ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ



**భూదాన్ పోచంపల్లి, మే 30 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలో సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల పట్టణ కన్వీనర్లు మంచాల మధు వడ్డేపల్లి యాదగిరి మాట్లాడుతూ కార్మికుల శ్రమ ను దోచుకుంటున్న పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికులంతా ఏకమై తమ హక్కులను సాధించుకున్నారని గుర్తు చేశారు. కానీ నేడు కార్మికుల వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడి కార్మిక హక్కులను సాధించుకుంటామని నినదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ సిఐటియు నాయకులు లక్ష్మయ్య రజనీకాంత్ సత్తయ్య రామ్ రెడ్డి కృష్ణారెడ్డి సురేష్ బాలయ్య మధుసూదన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనానికి 2గుంటుల స్థలం విరాళం అందించిన పాక లింగమల్లు



**నాగారం మే 30 ప్రజా జ్యోతి.** మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనం అవసరం ఉండగా ప్రభుత్వం అట్టి భవన నిర్మాణం మంజూరు చేసింది. కానీ ప్రభుత్వం మంజూరు చేసిన ప్రాథమిక ఉపకేంద్ర భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో డి. కొత్తపల్లి గ్రామానికి చెందిన పాక లింగమల్లు వారి తల్లితండ్రులు కీర్తిశేషులు పాక సోమక్క,గట్టయ్య గార్ల జ్ఞాపకార్థంతో రెండు గుంటల (2 గుంటలు) నివాస స్థలం విరాళంగా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి ఇచ్చి పెద్దమనసు చాటుకున్నారు. ఇట్టి విరాళ పత్రాన్ని గ్రామ కార్యదర్శి కొమ్ము అరుణ్ కుమార్ కి పాక లింగమల్లు పెద్దమనుషుల సమక్షంలో అందజేశారు. అనంతరం గ్రామస్తులు పాక లింగమల్లును అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గైగుల్ల లింగయ్య,కొండ మల్లేష్,బెల్లి సైదులు,యారాలనర్సిరెడ్డి,మల్లయ్య,వెంకన్న,అంజయ్య,కలింగారెడ్డి,కృష్ణమూర్తి, ఉప్పలయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని మాదిగలకు కేటాయించాలి

## - ఎస్సీసబ్ ప్లాన్ నిధులను ఎస్సీలకు మాత్రమే కేటాయించాలి
## - మాదిగ సంఘాల డిమాండ్

**దామరచర్ల, మే 30,( ప్రజాజ్యోతి ):** దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీ జండా మోస్తూ ఉన్నాం మమ్మల్ని ఓటు బ్యాంకుగా, పల్లకీలు మోసే బోయలుగానే చూస్తున్నారు తప్ప పదవులు మాత్రం ఇవ్వడం లేదని ఈసారి కచ్చితంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు ఆ పార్టీ ఎస్సీ నాయకులు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆకారపు గోపాల్, కొమ్ము దాసు, చందాల సదానందం లు మాట్లాడుతూ పార్టీ ఏర్పడినాటి నుండి నేటి వరకు తమ తాతలు తండ్రులు తాము పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కానీ నేటి వరకు మండల అధ్యక్ష పదవి మాదిగలకు కేటాయించలేదని అన్నారు. ఇప్పటివరకు రెడ్డి, ఎస్టి, బిసి సామాజిక వర్గాలకు చెందిన వారే అధ్యక్షులుగా ఉన్నారని, ఈసారి కచ్చితంగా ఎస్సీలకు కేటాయించాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఉన్నారని, ఇదే మండలానికి చెందిన ఎస్టీ నేత ఎమ్మెల్సీగా ఉన్నారని మండల అధ్యక్ష పదవి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. సబ్ ప్లాన్ నిధులు ఎస్సిలకే :- గ్రామాల అభివృద్ధి కోసం విడుదలైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కాలనీల అభివృద్ధి పనులు చేయడంతో పాటు, పనుల కాంట్రాక్ట్ కూడా ఎస్సీలకు ఇవ్వాలని కోరారు. అధిష్టానం ఈ రెండు అంశాలను పరిగణలోకి తీసుకొని మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో మాదిగలంతా ఏకమై ముక్కుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాళంపల్లి నాగేష్, మహంకాళి రాజేష్, ఆలంపల్లి వసంత కుమార్, కోట ఈశ్వర్, సందాల శంబయ్య, ఆలంపల్లి నాగేశ్వరరావు, పరంగి సైదులు, వట్టెపు ప్రేమ్ కుమార్,పోకల రవికుమార్, కొత్తపల్లి శ్రీను గద్దల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గెల్లి రవి

## -నియామక పత్రాన్ని అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్, మే 30 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా గేల్లి రవి నియామకం జరిగింది. శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా గేల్లీ రవి ని నియమిస్తూ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి సముచితస్థానం ఉంటుందని పార్టీ అభ్యున్నతకు తాను పాటుపడతానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న, హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, పట్టణ ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్స్, నియోజకవర్గ వ్యాప్త మండల అధ్యక్షులు,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీపీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు రక్షణ కవచం పి ఆర్ టి యు సంఘం

- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి




**సూర్యాపేట టౌన్,మే 30(ప్రజాజ్యోతి):**పి ఆర్ టి యు సంఘంలో లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి సంఘం రక్షణ కవచంగా ఉంటుందని శాసనమండలి సభ్యులు పింగిళి శ్రీపాల్ రెడ్డి గారు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇటీవల మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున సంఘం సంక్షేమ నిధి నుండి చెక్కులను అందజేసి ప్రసంగించారు. చివేముల మండలం దురాజ్ పల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న లిక్కి రామారావు అదేవిధంగా సూర్యాపేట పట్టణ ఎంఏఎం హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న గోపనబోయిన అశోక్ కుమార్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు జిల్లా సంఘ కార్యాలయంలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. అలాగే వారి కుటుంబానికి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు ఉద్యోగ కల్పన ఇప్పించే బాధ్యత తనదేనని , రాబోయే కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత చికిత్స అందించే హెల్త్ పాలసీని రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ ,ఉపాధ్యాయులకు కాంట్రాక్టు సిబ్బందికి అందరికీ వర్తింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి ఉత్తర్వులు ఇప్పిస్తానని పేర్కొన్నారు గత ప్రభుత్వ హయాంలో సిపిఎస్ ఉద్యోగులకు డెత్ గ్రాట్యుయిటి మరియు ఫ్యామిలీ పెన్షన్ పి ఆర్ టి యు సంఘం ఇప్పిచ్చిందని,రాబోయే కాలంలో ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా ప్రభుత్వాన్నీ ఒప్పిస్తానని తెలియజేశారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం కారుణ్య నియామకం ఉద్యోగి మరణించిన నెలలోపు వారి కుటుంబ సభ్యులకు వచ్చేలా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య నల్గొండ ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డి మాజీ గౌరవాధ్యక్షులు కందుకూరి శివశంకర్ సూర్యాపేట మండల మరియు పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వల్లెం శంకర్ ప్రసాద్ , పటేల్ శ్రీమాన్ రెడ్డి, మారగాని వెంకటేశ్వర్లు, వల్లెం శేఖర్, చివ్వెంల చివేముల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ బషీర్, పొదిల రవీందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాజా ఖలీల్ అహ్మద్ ఖాన్, ఎల్లు వెంకట్ రెడ్డి, పొన్నగంటి ప్రతాప్ కుమార్, గిరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### 1104 ఎంప్లాయిస్ యూనియన్ టౌన్ టూ సెక్షన్ నాయకులు నన్నూరు వెంకటరెడ్డి



**సూర్యాపేట టౌన్,మే 30(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన నేడు జరిగే తన పదవీ విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 1104 ఎంప్లాయిస్ యూనియన్ టౌన్ టు సెక్షన్ నాయకులు నన్నూరు వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించానని నేడు లైన్ మెన్ గా పదవి విరమణ చేస్తున్నానని ఈ కార్యక్రమానికి 1104 విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు,మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**అడ్డగూడూరు మే30(ప్రజా జ్యోతి)** అడ్డగూడూర్ మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో చిగుళ్ల వెంకన్న ఎద్దు విద్యుత్ షాక్ తో శుక్రవారం మృతి చెందింది. రైతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజు వారిగా మేతకు ఎడ్లను మేపుతుండగా సాయంత్రం వర్షం రావడంతో ట్రాన్స్ఫార్మర్స్ దగ్గరగా మేస్తున్న ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి చెందిందని వాపోయారు. ట్రాన్స్ఫార్మర్స్ పూర్వం నుండి కిందికి ఉందని విద్యుత్ అధికారులు పైకి లేపలేకపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రమాదకరమైన ట్రాన్స్ఫార్మర్స్ ను గుర్తించాలి కరెంటు స్థంభాలు లేకుండా గుంజలు నాటి ,నేలపైన పరిచిన కరెంటు తీగలను గుర్తించి విద్యుత్ అధికారులు తగుచర్యలు తీసుకోవాలని, రైతు వెంకన్న ఎద్దు సుమారు లక్షా ముప్పై వేలు ఉంటుందని ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# డిజే సీజ్,కేసు నమోదు

### దారి ఇవ్వమని అడిగినందుకు యువకుడి పై దాడి: ఎస్ఐ చలికంటి నరేష్




**గరిడేపల్లి,మే 30(ప్రజా జ్యోతి):**
డీజే నిర్వహకుడిపై కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేసిన ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామంలో జరిగింది. ఎస్సై చలికంటి నరేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి 2025 మే 29 న రాత్రి పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా ప్రజా శాంతికి భంగం కలిగిస్తూ కలవకుంట్ల గణేశ్ వివాహ ఊరేగింపులో కీతవారిగూడెం గ్రామానికి చెందిన చనగాని నరసింహారావు డీజే పెట్టి పట్టు పడగ సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**దారి ఇవ్వమని అడిగినందుకు యువకుడిపై దాడి**

కాల్వపల్లి గ్రామానికి చెందిన దూపాటి మోహన్ 2025 మే 29 న సాయంత్రం హుజూర్ నగర్ పట్టణంలో డిగ్రీ పరీక్షలు రాసి తిరిగి తన మోటార్ సైకిల్ పై ఇంటికి వెళ్ళుతుండగా గ్రామంలోని మామిడి రమేష్ ఇంటి వద్దకు రాగానే రాయినిగూడెం గ్రామానికి చెందిన సిద్ధు,హుజుర్నగర్ పట్టణానికి చెందిన సంపత్, జీవన్,నరేశ్ మరియు మాధవ రేణిగూడెం గ్రామానికి చెందిన కాటబోయిన విష్ణు,నిమ్మల విష్ణు మరికొంత మంది యువకులు డీజే పాటలకు డ్యాన్స్ చేస్తూ,దారి ఇవ్వమని అడిగినందుకు మోహన్ పై రాయితో దాడిచేసి గాయపరిచారని మోహన్ తల్లి దుపాటి నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలో సెక్షన్ 30 యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరు కూడా ర్యాలీ, సమావేశాలు,ఇతర ఉత్సవ కార్యక్రమాలకు డీజే ఉపయోగించకూడదని,ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి డీజే పెట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# యాసంగిలోనూ రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

**వానాకాలం పంటలకు ముందస్తు ప్రణాళికలు**
**అర్హులైన లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డులు**
**10,665 కోట్ల వ్యయంతో 2.81 కోట్ల మందికి ఉచితంగా సన్న బియ్యం**
**నీటి సామర్థ్యం పెంపుకై ప్రాజెక్టులలో పూడిక తీత పనులు**
**అవినీతికి పాల్పడితే చర్యలు కఠినం**
**ప్రాధాన్యత క్రమంలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలు**
**భూసేకరణ వేగవంతానికి అధికారులకు ఆదేశాలు**
**ప్రజా సమస్యలపై సత్వర చర్యలు**
**బి.ఆర్.ఎస్ పాలనలో నీటిపారుదల రంగం విధ్వంసం**
**మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 30(ప్రజాజ్యోతి):**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వానాకాలం సీజన్ లో రికార్డ్ సృష్టించిన ధాన్యం దిగుబడి యాసంగి సీజన్ లోనూ అదే రికార్డు పునరావృతం అయ్యిందని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా రైతాంగం పట్ల అనుసరించిన విధానాలే రికార్డు స్థాయిలో పంట దిగుబడికి తార్కాణమన్నారు. శనివారం రోజున సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లతో కలసి ధాన్యం కొనుగోళు ్ల, వానాకాలం సీజన్ వ్యవసాయ ప్రణాళికలు, ఇందిరమ్మ ఇళ్ళు,భూ భారతి, నీటిపారుదల రంగంపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముందెన్నడూ లేని రీతిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ జరగనంత దిగుబడి ఈ సంవత్సర కాలంలో వానాకాలం,యాసంగి సీజన్ లలో వచ్చిందని ఒక్క మాటలో చెప్పాలి అంటే ఇది ఆల్ టైం రికార్డ్ గా ఆయన అభివర్ణించారు. తెలంగాణా రైతాంగం పండించిన పంటలో చివరిగింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన సుస్పష్టం చేశారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించాలన్న చారిత్రత్మక నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 10,665 కోట్లను వ్యయం చేసి అర్హులైన నిరుపేదలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మకమైన నిర్ణయం సన్నబియ్యం పంపిణీ అన్నారు. అప్పటి వరకు అందించిన దొడ్డు బియ్యం ప్రజలు వినియోగించక పోగా పక్క దారులు పట్టి అనేక అక్రమాలకు తెర లేస్తుండడంతో గమనించిన రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణికీ శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులలో నీటి సామర్థ్యం పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం అంకురార్పణ చుట్టిందన్నారు. బి. ఆర్ ఎస్ పాలనలో భ్రష్టు పట్టిన నీటిపారుదల రంగంలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగానే మట్టి మెటలు,ఇసుక దిబ్బేలతో పేరుకు పోయిన చారిత్రాత్మక శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పూడిక తీత మొదలు పెట్టి నీటి సామర్థ్యం పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. బి. ఆర్.ఎస్ హయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన స్పందిస్తూ భవిష్యత్ తరలను అప్పుల ఊబిలో దింపారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో చేవెళ్ల-ప్రాణహిత పేరుతో కేవలము 38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో లక్ష కోట్లకు పెంచి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆయన దుయ్యబట్టారు. ప్రాధాన్యత క్రమంలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మణాలకు రూట్ మ్యాప్ రూపొందించిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు అందుకు అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై సత్వర చర్యలు ఉంటాయన్నారు. ఫిర్యాదుల విషయంలో అధికారులు సకాలంలో స్పందించని పక్షంలో చర్యలు కఠినంగా ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

